ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, జూన్ 1, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# ప్రపంచ సుందరి సుచాత

- థాయ్‌లాండ్ సుందరికి కిరీటం
- మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ
- రెండు, మూడో రన్నరప్‌లుగా పోలండ్, మార్టినిక్ సుందరీమణులు
- సీఎం రేవంత్ సమక్షంలో విజేతల ప్రకటన
- టాప్-20కే పరిమితమైన మిస్ ఇండియా నందిని గుప్తా



హైదరాబాద్: థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు ప్రపంచ సుందరి కిరీటాన్ని అలంకరిస్తున్న మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా. చిత్రంలో మొదటి రన్నరప్ ఇథియోపియా యువతి హాసెట్ డెరెజే, రెండో రన్నరప్ మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్ మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత సొంతం చేసుకున్నారు. మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ హాసెట్ డెరెజే, రెండో రన్నరప్‌గా మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్‌గా మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ప్రకటించారు.

మిగతా 2లో



## బుల్లెట్లకు ఫిరంగి గుళ్లతో బదులిస్తాం

మధ్యప్రదేశ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

రాణీ అహల్యాబాయి స్మారకంగా రూ.300 నాణెం

భోపాల్‌లో రాణి అహల్యాబాయీ హొల్కర్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న మోదీ

2లో

## 'టెన్త్'లో మీరు, మీ కొడుకు ఫెయిల్



# అత్యాధునిక సదుపాయాలతో గోశాలల ఏర్పాటు: రేవంత్

హైదరాబాద్: గోశాలల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాల డిజైన్ ను సిఎం పరిశీలించారు. అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై సమీక్ష నిర్వహించారు. నాలుగైదు రోజుల్లోగా డిజైన్ ఖరారు చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో గోశాలల ఏర్పాటుకు కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో జరగాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా ఉండేలా చేయాలని పేర్కొన్నారు. పశు, వ్యవసాయ వర్శిటీలు, కాలేజీలు, దేవాదాయ భూముల్లో గోశాలలు ఉండాలని అన్నారు. అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని, కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని తెలియజేశారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### జూన్ 4న ఢిల్లీకి సిఎం రేవంత్

వాయిదా పడ్డ ఢిల్లీ పర్యటన జూన్ 4వ తేదీన ఫిక్స్ అయ్యింది. జూన్ 4వ తేదీన రావాలని సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లకు ఏఐసిసి అగ్రనేతలు సూచించినట్టుగా సమాచారం. అదేరోజు పిసిసి కార్యవర్గ కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లో మకాం వేసి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. దీంతోపాటు పార్టీ పదవులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ అవకాశం ఇస్తే బాగుంటుందో మీనాక్షి నటరాజన్ నియోజకవర్గాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే మీనాక్షి ఇచ్చే నివేదిక ఆధారంగా పిసిసి కార్యవర్గంతో పాటు మంత్రివర్గ విస్తరణలో కూడా పలువురికి అవకాశాలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే జూన్ 4వ తేదీన ఈ రెండు అంశాలు కొలిక్కి వస్తాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.





## ఆయనపై ఈగ వాలినా ఊరుకోం

- కాళేశ్వరం కమిషన్ నోటీసులకు వ్యతిరేకంగా 4న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- కేసీఆర్‌కు బీఆర్‌ఎస్, జాగృతి రెండు కళ్లు
- తెలంగాణ జాగృతిలో ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్ విభాగాలు ఏర్పాటు చేస్తాం
- బీసీ బిల్లుపై కేంద్రం తాత్సారం.. బీజేపీకి సెగ తగిలేలా ఉద్యమిస్తాం: కవిత
- జాగృతి నూతన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్, :బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ జాతిపిత అని, ఆయనకు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకు నోటీసులిచ్చినట్లేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్‌పై ఈగ వాలినా తాము ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్‌కు బీఆర్‌ఎస్ పార్టీ ఒక కన్ను

2లో

## ప్రతినెలా 1 నుంచి 15 వరకు సరుకుల పంపిణీ

**ఉదయం 8-12, సాయంత్రం 4-8 వరకు షాపులు తెరిచే ఉంటాయి**

**దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ అందించే సౌకర్యం**

**గత ప్రభుత్వ ఇంటింటి రేషన్ విధానంపై పవన్ విమర్శలు**

రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దుకాణాలు



మిగతా 2లో



## బీజేపీతో పొత్తు ఉంటుందని ఏమార్చారు

**బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లోకి.. వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఇదే చెప్పారు: సంజయ్**

కరీంనగర్,: గతంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలోని చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లోకి వచ్చారని.. అలా జరిగిన ప్రతిసారీ కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమై

మిగతా 2లో

## పదేళ్లలో సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు




- మేం వచ్చాక 17,169కోట్ల కేటాయింపు
- గిరిజనుల హక్కులు కాపాడేలా నల్లమల్ల డిక్లరేషన్ ఇచ్చాం: భట్టి విక్రమార్క
- గిరిజనుల హక్కులను రక్షించాలి: మీనాక్షి

కొత్తగూడెం:గత పదేళ్లలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్‌ఎస్ సర్కారు గిరిజనుల కోసం సబ్‌ప్లాన్ నిధులను ఏ మాత్రం ఖర్చు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.17,169కోట్లను కేటాయించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసానిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆదివాసీ కార్యకర్తల సమ్మేళనం ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ

మిగతా 2లో



# నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి వేలాది మంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించిన సరస్వతి పుష్పం: గుర్రం వెంకటేశ్వర్లు (జీవి)

**విద్యావృత్తిలో క్రమశిక్షణనే అతని నైజం -విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షించే వ్యక్తి.!**

**రాష్ట ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత పూర్వ**

**ఎం ఈ ఓ- మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు పై వార్త మిర్రర్ ప్రతినిధి ప్రత్యేక కథనం.!**





### గుర్రం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఎంఈఓగా పనిచేసిన పాఠశాలలు, ప్రాంతాలు

**ఉపాధ్యాయులుగా మొదటి నియామకం**
**జులై 1983 యుపిఎస్ జై కేసారం రామన్నపేట సమితి 3 సంవత్సరాలు**
**జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల రాజాపేట్ 3 మూడు సంవత్సరాలు**
**జడ్.పి.హెచ్.ఎస్ భూదాన్ పోచంపల్లి 3 సంవత్సరాలు**
**జడ్.పి.హెచ్.ఎస్ బీబీనగర్ మండలం బట్టుగూడెం 5 సంవత్సరాలు**
**జడ్.పి.హెచ్.ఎస్ పెద్దగూడెం మండలం**
**పోచంపల్లి 6 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులు గా**
**జడ్పీహెచ్ఎస్ చౌటుప్పల్ 6 సంవత్సరాలు**
**జడ్.పి.హెచ్.ఎస్ కురుమ గూడెం మండలం**
**చింతపల్లి 6 నెలలుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా**
**జడ్.పి.హెచ్.ఎస్ గట్టుప్పల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా 6 సంవత్సరాలు**
**జడ్.పి.హెచ్.ఎస్ సంస్థాన్ నారాయణపురం 6 సంవత్సరాలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా 5 సంవత్సరాలు నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు మండల విద్యాధికారిగా పనిచేసే 37 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారు ఎక్కడ పని చేసిన విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రుల, స్థానిక ప్రజాప్రతినిధుల మన్ననలు పొందిన ఒక విద్యావేత్త గుర్రం వెంకటేశ్వర్లు 2016లో రాష్ట ఉత్తమ ప్రధానోపాధ్యా అవార్డుకు ఎన్నిక కావడం అందుకుగాను ఎస్ఎంసి చైర్మన్ గణేష్ సాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, ముఖ్యఅతిథిగా రాష్ట జిల్లా విద్యాధికారులు సమక్షంలో రాఘవేంద్ర ఫంక్షన్ ఘనంగా సన్మానించడం జరిగింది**

సమాజంలోని వృత్తులన్నిటిలో ఉదాత్తమైనది, పవిత్రమైనది, శక్తివంతమైనది ఉపాధ్యాయ వృత్తి. వారు ఏం ఆశించకుండా విద్యార్థుల ఉన్నతిని ఆకాంక్షిస్తారు. ఒక ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఎంఈఓ గా తాను నిర్వహించిన ప్రతి బాధ్యత బోధనా పద్ధతులను మెరుగుపరచడానికి కృషి చేశారు పాఠశాలలో పరీక్షా సమయంలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ అందించాలని, ప్రముఖ సుద్దాల సుధాకర్ తేజ, ఆ పాఠశాలలో చదివిన గొప్ప విద్యావంతులను పాఠశాలకు పిలిపించి ఉన్నత విద్యతో గొప్పగా చదివితే రేపటి భవిష్యత్తుని పిల్లలకు అర్థమయ్యేలా మోటివేషనల్ స్పీకర్లతో తెలియపరిచేవారు, ఏ పాఠశాలలో పని చేసిన స్థానిక యువజన సంఘాలను పిలిపించి, పిల్లలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ను అందించే ప్రయత్నాలు చేపించేవారు, ఆ గ్రామ ప్రజాప్రతినిధులను పిలిపించి పాఠశాల మౌలిక వసతులను నిత్యం అందేలా చూసేవారు, నాడు ఏర్పాటైన ఎస్ఎంసి కమిటీలను ప్రతిరోజు సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల కావలసిన వారు నిర్వహించాల్సిన బాధ్యతలను వారు గుర్తించేలా కృషి చేసేవారు, పర్యావరణం పై ప్రత్యేక శ్రద్ధ వహించేవారు ప్రతి కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిస్తూ వాటి సంరక్షణ కూడా ఎన్నో జాగ్రత్తలు పడేవారు, పాఠశాలకు నీటి ఇబ్బంది కలగకుండా, పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను నేరుగా తన ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడేవారు పాఠశాల ఆవరణలో కోట గోడకు దేశ మహనీయుల చిత్రపటాలను వేయించి పాఠశాలకు ఎంతో కలను తీసుకొచ్చిన ఘనత వారిది పాఠశాలలో జరిగే పైకా గేమ్స్ లో క్రీడల్లో జిల్లా స్థాయి రాష్టస్థాయిలో ఎన్నికైన విద్యార్థులకు తనే రవాణా ఖర్చులు అందిస్తూ వారిని ప్రోత్సహించేవారు, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తాపత్రయపడేవారు, చేసిన పని చేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ వస్తూ, త్రిబుల్ ఐటీ లో విద్యార్థులకు అవకాశాలు దొరికేలా ప్రయత్నాలు చేసేవారు, ఉపాధ్యాయ వృత్తిలో ఇలాంటి ఉపాధ్యాయులు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పలుమార్లు పాఠశాల సభలో తెలిపేవారు

## ‘టెన్త్’లో మీరు, మీ కొడుకు ఫెయిల్

గుంటూరు: పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యా వ్యవస్థే ఇలా ఉంటే మిగతా వాటిని ఎంత ఘోరంగా నడుపుతున్నారోనని సీఎం చంద్రబాబుకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చురకలంటించారు. ఈ మేరకు నాలుగు పాయింట్లతో కూడిన సందేశాన్ని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. “చంద్రబాబు గారూ.. మీరు, మీ కొడుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ టెన్త్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. మీ అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయి. పదో తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్న మీరు, మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోంది.సుమారు 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించాల్సిన మీరు, ఘోరంగా విఫలమై, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారు. ఇప్పుడు ప్రతి స్టూడెంట్‌కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తంచేసే పరిస్థితిని తీసుకు వచ్చారు. మీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్ల లో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలుఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.

## బుల్లెట్లకు ఫిరంగి గుళ్లతో బదులిస్తాం

భోపాల్: ఉగ్రవాదులతో పరోక్ష యుద్ధాలు పనిచేయవు.. బుల్లెట్లకు ఫిరంగి గుళ్లతో సమాధానం చెప్పాల్సిందే అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి భారతదేశం ప్రతిస్పందన తర్వాత శౌర్యానికి చిహ్నంగా సిందూరం మారిందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ దేశ చరిత్రలోనే అతిపెద్ద, విజయవంతమైన సైనిక చర్యగా పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని నగరమైన భోపాల్‌లో శనివారం ఇందౌర్ రాణి అహల్యాబాయిా హోల్కర్ 300వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ‘లోక్‌మాతా దేవీ అహల్యాబాయిా మహిళా సశక్తీకరణ్ మహా సమ్మేళన్’ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. భారత సంస్కృతిపై దాడి జరిగినపుడు రాణి అహల్యాబాయి రక్షకురాలిగా నిలిచారని, ‘నాగరిక్ దేవోభవ’ (పౌరులే దేవుళ్లు) అనే ఆమె బాటలోనే తమ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. 250 ఏళ్ల క్రితమే అహల్యాబాయి తన సైన్యంలో మహిళలతో ప్రత్యేకదళం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. 18వ శతాబ్దానికి చెందిన ఈ రాణి స్మారకార్థం తపాలా బిళ్ల, రూ.300 నాణేన్ని ప్రధాని విడుదల చేశారు. పహల్గాంలో భారత మహిళలకు ఉగ్రవాదులు సవాలు విసిరారని.. ఆ సవాలు ఉగ్రమూకలకు, వారి పోషకులకు మృత్యుఘోష వినిపించిందని ప్రధాని అన్నారు. పాకిస్థాన్ సేనల ఊహకు కూడా అందని విధంగా వారి ఉగ్ర స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసినట్లు తెలిపారు. నారీశక్తి గురించి మాట్లాడుతూ.. ఈసారి 75 మంది మహిళలు పార్లమెంటు సభ్యులు అయ్యారని, ఈ సంఖ్యను ఇంకా పెంచే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. రక్షణరంగంలోనూ భారత తనయల సామర్థ్యం ప్రపంచమంతా చూస్తోందన్నారు. నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని, ఇందుకోసం గత పదేళ్లలో తమ ప్రభుత్వం పాఠశాల నుంచి యుద్ధభూమి వరకు ఎన్నో చర్యలు చేపట్టిందని

# ప్రపంచ సుందరి ‘సుచాత’



హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం ఉత్కంఠభరితంగా ఫైనల్స్ జరిగాయి. ప్రపంచ సుందరిగా గెలిచిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా కిరీటాన్ని అలంకరించారు. సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ అందనుంది. 21 ఏళ్ల సుచాత ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్టూడెంట్, మోడల్. 2024 మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ పోటీల్లో మూడో రన్నరప్‌గా నిలిచిన ఆమెకు త్రుటిలో కిరీటం చేజారింది. ఈసారి మిస్ వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్నారు. థాయ్‌లాండ్ నుంచి మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న తొలి భామగా నిలిచారు. భారత్ తరఫున పోటీల్లో పాల్గొన్న నందిని గుప్తాకు నిరాశే ఎదురైంది. టాప్-20కి ఆమె పరిమితమైంది.హైదరాబాద్ వేదికగా మూడు వారాలపాటు జరిగిన మిస్‌వరల్డ్ పోటీలు విజయవంతమయ్యాయి. రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరిగిన ఈ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా 108 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొన్నారు. శనివారం నాటి ఫైనల్ పోటీలు అన్నిదేశాల సుందరీమణుల పరిచయం, ర్యాంప్‌వాక్‌తో ప్రారంభమయ్యాయి. డిజైనర్ అర్చనా కొచ్చర్ డిజైన్ చేసిన తెలంగాణ, భారతీయ సంప్రదాయ పట్టు వస్త్రాలతో ముద్దుగుమ్మలు మరింత మెరుస్తూ సభికులకు అభివాదం చేశారు. ఆ తర్వాత టాప్ 40లోకి అర్హత సాధించిన దేశాలను ఖండాల వారీగా వేదికపై ఆహ్వానించారు. అమెరికా-కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానాలో ఒక్కో ఖండం నుంచి పది మందికి చోటు కల్పించారు. తర్వాత టాప్ 20, టాప్ 8ను ఎంపిక చేశారు. మిస్ వరల్డ్‌గా గెలిస్తే ఏం చేస్తారనే ఉమ్మడి ప్రశ్నను వీరిని అడిగారు. 45 సెకన్లలో అత్యుత్తమంగా సమాధానం చెప్పిన నలుగురిని ఆయా ఖండాల విజేతలుగా ఎంపిక చేశారు. వీరిలో ప్రపంచ సుందరిని తేల్చేందుకు న్యాయనిర్ణేతలు ప్రశ్నలు అడిగారు. ఇచ్చిన సమాధానాల ఆధారంగా మిస్ వరల్డ్ 2025గా థాయ్‌లాండ్ భామను ప్రకటించారు.

**న్యాయ నిర్ణేతలు వీరే**

పోటీలకు నటులు సోనూసూద్, రానా దగ్గుబాటి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్, మాజీ మిస్ ఇండియా నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ కెరినా టిర్రెల్, 72వ మిస్‌వరల్డ్ అఫిషియల్ స్టేజ్ డైరెక్టర్ డోనా వాల్ష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జ్యూరీ ఛైర్‌పర్సన్‌గా జూలియా మోర్లే ఉన్నారు. 2016 మిస్‌వరల్డ్ స్టెఫాని డెల్, ప్రజెంటర్ సచిన్ కుంభార్ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

**ఫైనల్ పోటీలను తిలకిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవి**

బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ నృత్య ప్రదర్శనలతో అలరించారు. నాటు నాటు తెలుగు పాటకు స్టెప్పులతో ఆడిటోరియం దద్దరిల్లింది. మిస్ ఇండియా నందిని గుప్తాతో సహా మిగతా పోటీదారులు వారి స్థానాల్లోనే పాటకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులతోపాటు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రముఖ నటుడు చిరంజీవి దంపతులు, ఇతర సినీ ప్రముఖులు, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం రమేశ్, నటి కుష్బూ, నటుడు మహేశ్‌బాబు కుమార్తె ఘట్టమనేని సితార, తదితరులు పాల్గొన్నారు.

## ఆయనపై ఈగ వాలినా ఊరుకోం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ జాతిపిత అని, ఆయనకు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకు నోటీసులిచ్చినట్లేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే.. తెలంగాణ జాగృతి మరో కన్ను అని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ నెల 4న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు. శనివారం బంజారాహిల్స్‌లోని తన నివాసం సమీపంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని కవిత ప్రారంభించారు. కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన అనంతరం బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరి జలాల్లో 200 టీఎంసీల హక్కు తెలంగాణకు ఉండాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని తెలిపారు. “కాళేశ్వరం ద్వారా ఏటా 20 లక్షల ఎకరాలకు నీళ్లు అందించినందుకు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా? కోటి ఎకరాల మాగాణంగా తెలంగాణను చేసిందుకు నోటీసులు ఇచ్చారా ? రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టినందుకు ఇచ్చారా? తెలంగాణ ప్రజలకు మేలు చేసినందుకు ఇచ్చారా? అది కాళేశ్వరం కమిషనా? లేక కాంగ్రెస్ కమిషనా?”అని కవిత ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం పట్ల ప్రతి తెలంగాణ బిడ్డ బాధపడుతున్నారని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ నీళ్లను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడని పరిస్థితి ఏర్పడిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అంత బలహీనంగా ఎందుకున్నారని, పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టేలా ప్రతిపాదించారని, కానీ.. ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్ఛంపల్లి నుంచి చేపడతామని చెప్పిందని అన్నారు. కానీ, ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. జూన్ 2 నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# సూపర్‌స్టార్ కృష్ణ 82వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన కృష్ణ అభిమాన సంఘం నాయకులు

### కృష్ణ అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు అక్కనపల్లి వీరయ్యను ఘనంగా సన్మానించిన - ఎండి రహీం షరీఫ్





హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం మల్లికార్జున నగర్ లో సూపర్ స్టార్ కృష్ణ 82వ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎం డి రహీం షరీఫ్ మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణని ఇండస్ట్రీలో ఆయన నటనతో ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. 1943, మే 31 న తెనాలి మండలంలోని బుర్రిపాలెంలో గ్రామంలో కృష్ణ జన్మించారు. కృష్ణ పూర్తి పేరు ఘట్టమనేని శివరామకృష్ణ. తెలుగు సినీ ఇండస్ట్రీలో తేనే మనసులు సినిమాతో అడుగు పెట్టారు. అతి తక్కువ సమయంలోనే మంచి పేరును సంపాదించుకున్నాడు అని తెలిపారు, కృష్ణ అభిమాని అక్కనపల్లి వీరయ్య మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఎనలేని సేవలు అందించారు. ఆయన నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా, మరియు సాంకేతిక రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. ఆయన తెలుగు సినిమాల్లో కౌబాయ్, గూఢచారి, సాంఘిక, జానపద, పౌరాణిక, చారిత్రక పాత్రలు పోషించి, తెలుగు సినిమాకు కొత్త శైలులను పరిచయం చేశారు. అన్నారు కృష్ణ అభిమాన సంఘం నాయకుడు నీళ్ల లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ 50 ఏళ్ల కెరీర్‌లో 350 పైగా సినిమాల్లో నటించారు దర్శకుడిగా సింహాసనం లాంటి సినిమాలను తెరకెక్కించారు. పద్మాలయ స్టూడియో ద్వారా పలు మంచి సినిమాలను నిర్మించారు. తెలుగు సినిమాలకు కొత్త సాంకేతికతలను పరిచయం చేశారు, ఉదాహరణకు తొలి స్కోప్ సినిమా, తొలి ఈస్ట్ మన్ కలర్ సినిమా మొదలైనవి. ఒకే ఏడాదిలో 18 సినిమాలు విడుదల చేసిన ఏకైక నటుడు కృష్ణ. కృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీకి మకుటం లేని మహారాజుగా, “ట్రెండ్ సెట్టర్” గా, మరియు సంచలనాలకు కేరాఫ్ అడ్రెస్ గా గుర్తింపు పొందారు. సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు

# సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో అంతర్జాతీయ సదస్సు

### ముఖ్యఅతిథిగా డిఎంఆర్ఎల్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జి మధుసూదన్ రెడ్డి




రంగారెడ్డి వార్త మిర్రర్ ప్రతినిధి : సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఇబ్రహీంపట్నం కళాశాలలో ఈ నెల 31 తేదిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఎం ఆర్ ఎల్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ,తాజా సాంకేతిక మేధ పరిజ్ఞానాలు, ఇన్నోవేషన్, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి విభాగాల్లోని అభివృద్ధిని విద్యార్థులకు, పరిశోధకులకు పరిచయం చేయడం అనివార్యం అని తెలిపారు. ముఖ్యఅతిథి డాక్టర్ జి మధుసూధన్ రెడ్డి మరియు కళాశాల సెక్రటరీ డాక్టర్ డి ప్రదీప్ కుమార్ గారితో కలిసి అంతర్జాతీయ సదస్సు సావనీర్ ను విడుదల చేశారు .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శేఖర్ బాబు మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ సదస్సు మా కళాశాల ప్రతిష్ఠను పెంచుతుందని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి నిపుణుల అనుభవాన్ని పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ జి భగత్ మాట్లాడుతూ,విద్యార్థులు ఇలాంటి సదస్సులలో పాల్గొనటం వల్ల కృత్రిమ మేధజ్ఞానంతో ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకోవచ్చని తెలిపారు, మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి సుబ్బరావు మాట్లాడుతూ, విద్యార్థులు టెక్నికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవడం వల్ల కాలేజ్ ప్లేసెమెంట్లలో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు .ఈ సదస్సు కు 100 పైగా పరిశోధన పత్రాలు సమర్పించారు, సదస్సు ప్రధానంగా కృత్రిమ మేధస్సు (AI), డేటా సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ ఓ టి), స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ ఆటోమేషన్ , సైబర్ సెక్యూరిటీ, ఇవి అండ్ గ్రీన్ ఎనర్జీ , సెమీకండక్టర్స్ చిప్సెట్ అండ్ కమ్యూనికేషన్స్ మరియు నూతన నిర్మాణ విధానాలు ఆవిష్కరణలపై దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో ఇతర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు, వారి సాంకేతిక ప్రసంగాలు, పరిశోధనలపై సమర్పణలు వినూత్నంగా ప్రపంచంలో అన్ని ప్రాంతాల నుండి నిపుణులు సదస్సులో పాల్గొనే విధంగా హైబ్రిడ్ (వర్చువల్, ఫిజికల్) విధానంలో నిర్వహించామని సదస్సు కన్వీనర్ డాక్టర్ వెంకటేశం మారగొని తెలిపారు. చివరగా పాల్గొన్న ప్రతిభావంతులకి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ డి సైదాన్ మరియు విభాగాల హెచ్ ఓ డిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊర్కొండ పేట అంజన్న సన్నిధిలో భక్తులను నిలువు దోపిడీ

- కళ్యాణకట్ట వద్ద భక్తుల నుండి పైసా వసూలు..
- టికెట్టు కొన్నా సరే గుండు గీస్తే 150 ఇవ్వాల్సిందే
- లేదంటే ఎవరికైనా చెప్పుకో..?
- ఫోన్ చేసినా పట్టించుకోని ఆలయ ఈ.ఓ
- స్థానిక ఎమ్మెల్యేగా మీరైనా పట్టించుకోండి సారూ



ఊర్కొండ మే 31 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ పేట అంజన్న సన్నిధికి వెళ్లాలంటే ఓసారి ఆలోచించుకోవాల్సిందే అని భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఊర్కొడ పేట ఆంజనేయ స్వామి గుడిలో తలనీలాలు సమర్పించడానికి ఓ భక్తుడు తమ కొడుకుతో వెళ్లాడు. టికెట్ కొన్నా సరే ఒక గుండుకు రూ”150 రూపాయలు కచ్చితంగా చెల్లించాలని లేకపోతే గుండు చెయ్యమని మాకు జీతాలు రావట్లేదని ఖరాకండిగా చెప్తున్నారు. కావాలంటే మీరు ఎవరికైనా చెప్పుకోండి అని అంటున్నారు. మొక్కిన మొక్కు దేవుడికి చెల్లించాలి కాబట్టి మరో దారి లేక రూ”150 రూపాయలు ఇచ్చినా రెండు సంవత్సరాల బాలుడి గుండును రక్తం వచ్చేలా చేయడం దారుణమని ఇంత జరుగుతున్న పట్టించుకోని ఆలయ ఈవో కి ఫోను చేసిన స్పందించలేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితిలో అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వీరి చేసే దోపిడీలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, భక్తులను జలగళ్ల పట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం...

# రైతుల వద్దకు వ్యవసాయ శాస్త్రవేత్తల





మిర్యాలగూడ మే 31:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రయోగశాల నుంచి భూమికి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 29 నుంచి జూన్ 12 వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు, కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ వానకాలంకి అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్ధతలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అలాగే నేరుగా విత్తే వరి సాగు గురించి వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. తదుపరి ప్రస్తుతం రైతులు ఒకే పంట పై ఆధార పడకుండా ఇతర మార్గాలైన పట్టు పరిశ్రమపై మొగ్గు చూపాలని కోరారు. అలాగే భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎఎఆర్ఎం హైదరాబాద్, ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ జిఆర్.రామకృష్ణమూర్తి మాట్లాడుతూ భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంటపై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఎన్ఎఎఆర్ఎం సైంటిస్టు డాక్టర్ యామిని మాట్లాడుతూ హానికర పురుగుమందులు, ఎరువులను వాడకుండా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలోవ్యవసాయవిస్తరణ అధికారి షఫీ, 40 మంది రైతులు పాల్గొన్నారు.



### మృతుని కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

### 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన శికిలమెట్ల సత్యనారాయణ మరణించిన విషయాన్ని, బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకొని విశాల హృదయంతో మానవత దృక్పథంతో ఒక నిరుపేద కుటుంబానికి సహాయం చేయాలనే గొప్ప మనసుతో మృతుని కుటుంబానికి 5000/-వేల రూపాయల సహాయాన్ని స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు. నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు గ్రామస్తుల కష్టసుఖాల్లో తోడుంటూ, వారి సాధక బాధకాలను తెలియజేసిన వెంటనే స్పందిస్తూ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సహాయం అందిస్తున్నందుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శికిలమెట్ల ప్రభాకర్,రాపర్తి కరుణాకర్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు గుండమల్ల సతీష్ కుమార్,గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి పండుగలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కల్వకుర్తి మే 31 వార్త మిర్రర్ ప్రతినిధి:- కడ్తాల మండలం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్షకొండ తండాలో బొడ్రాయి పండగకు బీఆర్ఎస్ శ్రేణులు రూ”45,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ రూ”25,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ”10000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ రూ” 5000 రూపాయలు అందించగా, ఉపసర్పంచ్ పాండు 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య డైరెక్టర్ వెంకటయ్య లయక్ ఆలీ జంగయ్య మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ మహేష్ యాదవ్ రాజు నాయక్ శ్రీను చందర్ దేవ్ గోపాల్ దేవేందర్ సంతోష్ దేవజా పాండు రెడ్డి శ్రీకాంత్ బాసు కాలే భాస్కర్ మహేందర్ సూర్య ప్రకాష్ మహేందర్ తండ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సాయిబాబా

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ మరియు రిటైర్డ్ అల్విన్ సెక్రటరీ కీర్తి శేషులు కొమిరిశెట్టి మాణిక్ రావు తృతీయ వర్ధంతి సందర్భంగా ఖాజాగూడ గ్రామంలో బిఆరెస్ పార్టీ మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



### అంగన్వాడిలలో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభానికి బోధనా పరికరాలు సిద్ధం

మిర్యాలగూడ మే 31:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని అంగన్వాడిలలో ముందస్తు పాఠశాల విద్య (ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. శనివారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు ప్రీ ఎడ్యుకేషన్ మెటీరియల్ యూ ట్యూబ్ బోధన పరికరాలు, రౌండ్ టేబుల్స్, ప్లే మ్యాట్లు, టేబుల్స్, బుక్ షెల్ఫులు అందించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడిల్లో గత విద్యా సంవత్సరం సుమారు 70 అంగన్వాడిలకు మెటీరియల్ రాగా ప్రస్తుతం 139 అంగన్వాడిలకు మెటీరియల్ వచ్చిందని ఆమె తెలిపారు. అన్ని అంగన్వాడీలకు మెటీరియల్ అందజేస్తున్నామని ఆమె తెలిపారు. మే 31న అంగన్వాడిలకు వేసవి సెలవులు ముగియడంతో జూన్ 2 సోమవారం నుండి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సమర్థవంతంగా బోధించేందుకు టీచర్లకు సెక్టార్ వారిగా శిక్షణ ఇచ్చినట్టు ఆమె తెలిపారు. అదేవిధంగా ఐసిడిఎస్ పరిధిలో వాత్సల్య పథకం కింద 10మందికి అవకాశం ఉందని దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధిక, పద్మా, జెఎ రాములు పాల్గొన్నారు.



## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు..

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఓంకార పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ చెన్నై గురువు శ్రీ నాట్యరత్నం ప్రతీష్ శివానందం మరియు గురువు షీబా ప్రతీష్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, పదం, కాలభైరవం,కీర్తనం, తాండవం, హరి స్తోత్రం, శంభో మహాదేవ, రామాష్టకం, నర్సింహా కౌతం, రాగమాలిక జతిస్వరం థెయ్యమ్, అయ్యప్పన్ మొదలైన అంశాలను కళాకారులూ మోనిష, సాధనశ్రీ , జోషిక ,జీవన, కార్తీక, పూర్విత, నేత్ర, శుభశ్రీ, మేఘ శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## సీడ్స్ దుకాణాలను ఆకస్మి తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ ఆఫీసర్

మిర్యాలగూడ, మే 31:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ మండలం పరిధిలోని కిసాన్ సీడ్స్ రైతు మిత్ర సీడ్స్ కొన్ని పట్టణ పరిధిలోని విత్తన దుకాణాలను ఇంటర్నల్ స్క్వేర్స్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ వై.గిరిప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు తమ దుకాణాలలో రేట్ల పట్టిక స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్నీ విధిగా నిర్వహించాలని రైతులకు విక్రయ రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. వారితో మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇఇన్చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ధీరావత్ సైదా నాయక్ ఉన్నారు




## విశ్వకర్మ మేస్త్రి కిట్ లను అందజేసిన పోస్టల్ అధికారులు

సంస్థాన్ నారాయణపురం మే 31:( వార్త మిర్రర్ )

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రమలోని పోస్టు ఆఫీస్ అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి సంబందించిన కిట్ ను శనివారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోల్లూరి యాదగిరి సాగర్, అచ్చిని ప్రవీణ్, వెలిజాల శ్రీను, ఉష్కాగుల గిరిబాబు, గంట రాజు, గోల్లూరి ప్రభాకర్, బద్దం శివ, కిష్టం నర్సింహా తదితరులు పాల్గొన్నరు.

## వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తోట మహేష్ గౌడ్




ఎల్బీనగర్, 31 మే :రాచకొండ కమిషనర్ పరిధిలోని వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా తోట మహేష్ గౌడ్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సి సి ఆర్ బి లో ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న తోట మహేష్ గౌడ్ ను వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా బదిలీ చేస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని, గతంలో వనస్థలిపురం సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన అనుభవం తో పాటు ఈ ప్రాంత ప్రజలతో తనకు చక్కటి అనుబంధం ఉందని గుర్తు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎంతటి వారినైనా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తాను రెట్టింపు ఉత్సాహంగా పనిచేయడానికి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో పాటు ఈ ప్రాంత ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు , శాంతి సంఘం నాయకులు తమకు సహకరించాలని మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.



## కుంభం శ్రీనివాస్ గౌడ్ మృత దేహానికి నివాళులు అర్పించిన ఫోటో గ్రాఫర్స్

దేవరకొండ మే 31 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణ సీనియర్ ఫోటో గ్రాఫర్ కుంభం శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యం తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అసోసియేషన్ యూనియన్ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి యొక్క కుటుంబానికి తక్షణ సహాయం నిమిత్తం దహన సంస్కరణ ఖర్చుల నిమిత్తం దేవరకొండ యూనియన్ తరపున (26000/-)26 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంబడం జయరాములు రాష్ట్ర నాయకులు నీలా సంజీవ్ కుమార్ జిల్లా కోశాధికారి మేదరి భాస్కర్ జిల్లా కార్యదర్శి మస్న మందిర్ జిల్లా నాయకులు సందీప్ పట్టణ కార్యదర్శి భాస్కర్ ఫోటో స్టూడియో మాజీ అధ్యక్షులు ఊరుకొండ రాజశేఖర్ యూనియన్ నాయకులు కొండల్ రెడ్డి సత్యం రేణు గౌడ్ ఆర్య శీను సింధు శ్రీను యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల నిజమైన జర్నలిస్ట్ ఎండి మునీర్

### మునీర్ కు గని కార్మికుల ఘన నివాళులు



మందమర్రి మే 31: వార్త మిర్రర్ ప్రతినిధి : వార్తే ప్రజలు, ప్రజలే నా జీవితం అని భావించిన నిబద్ధత గల నిజమైన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ నేత ఎండి మునీర్ అని ఆయా కార్మిక సంఘాల నాయకులు కొనియాడారు. సింగరేణి ఏరియాలోని కేకే 5 గని పై శనివారం కార్మిక సంఘాలు, కార్మికుల ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ నేత మునీర్ కు సంతాప తెలిపారు. ఈసందర్భంగా ముందుగా మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, మునీర్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, బొగ్గు పేల్లకు గొంతుక ఉంటే ముందు పిలిచే పేరు మునీర్ అని కొనియాడారు. సింగరేణిలో బొగ్గు గని కార్మికునిగా వారి కష్టాలు కన్నీళ్లు సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం నిరంకుశ విధానాలపై పోరాటాలు సైతం చేసిన గొప్ప కార్మిక నాయకుడు సైతం అతనే అని తెలిపారు. సింగరేణిలో కార్మిక సంఘాల లోపాలను సైతం ఎండగట్టి, వారు కార్మికులకు ఎలా పని చేయాలో సైతం సూచించిన మార్గదర్శకుడని కొనియాడారు. 1980 ఎమర్జెన్సీ కాలంలో మందమర్రిలో దొరల భూస్వాముల దౌర్జన్యాల వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేసిన ఉద్యమ నాయకుడు అని, ఆ కాలంలో ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నారంటే కేవలం మునీర్ పోరాటాల వల్లనే సాధ్యమైందని తెలిపారు. ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు గనులలో పనిచేస్తూ, ప్రాణాలను పణంగా పెట్టి, నల్ల బంగారాన్ని వెలికి తీస్తున్న చీకటి సూర్యుల కన్నీటి కష్టాలను కడతెరిచేందుకు బండ కింద బ్రతుకులు అనే పేరిట సంవత్సరం కాలం పాటు ఆంధ్రజ్యోతి పత్రికలో శీర్షిక రాసిన ఏకైక జర్నలిస్టు మునీర్ అని అన్నారు. కేకే 5 గనిలో కార్మికునిగా క్లర్కుగా రెండున్నర దశాబ్దాలు పనిచేశారని, ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రజలలో మమేకమై, ప్రజలే వార్తలుగా వార్తలే ప్రజలుగా జీవించిన ధన్యజీవి అని కొనియాడారు. ఎన్నోసార్లు మునీర్ ను దొరలు హత్య చేయించాలని చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని ప్రజలే కాపాడుకున్న చరిత్ర అతనిది అని తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నటువంటి పరిణామాల గురించి అనేక వ్యాసాలు ప్రజలను చైతన్యం చేసిన నిజమైన జర్నలిస్టు అని అన్నారు. ప్రాణాంతక వ్యాధి ఒకవైపు ప్రాణాలు తోడేస్తున్న పాలకవర్గ విధానాలను ప్రశ్నిస్తూ ప్రజల సమస్యలపై తన కలానికి బలంగా అని చెప్పిన ప్రజల గొంతుక సైతం అతడే అని తెలిపారు. లక్షలాది ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న గొప్ప మేధావి నల్ల బంగారు నేలలో వికసించిన విప్లవాది అని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సింగరేణి చీకటి సూర్యులు 35 రోజులు చేసిన సకల జనుల సమ్మె సింగరేణి జేఏసీ చైర్మన్ గా ఆయన చేసిన పోరాటం స్ఫూర్తి ఎందరో ఆదర్శమని తెలిపారు. అదేవిధంగా సింగరేణి కార్మిక ఉద్యమాలతో పాటు ప్రజా పోరాటాలు సామాజిక చైతన్య ఉద్యమాలలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. సింగరేణి ఉన్నంతకాలం ప్రతి కార్మికుడు ఆయన పేరు స్మరించుకుంటూనే ఉంటారని అన్నారు. ఆయన ఆశయ సాధన లక్ష్యంగా, అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మునీర్ మిత్రుడు జి చందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా యూనియన్ల నాయకులు భీమానాధుని సుదర్శన్, ఓ రాజశేఖర్, కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, రాంశెట్టి నరేందర్, భీమర సదయ్య, ప్రసాద్, రామకృష్ణ లు పాల్గొన్నారు.

# పచ్చని కాపురాల్లో వివాహేతర సంబంధాల చిచ్చు

### భార్యా భర్తల మధ్య మనస్పర్థలు.. సోషల్ మీడియాలో పరిచయాలు

### జీవిత భాగస్వాములనువదిలించుకునేందుకు అఘాయిత్యం

### రోడ్డున పడుతున్న కుటుంబాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 31 : రెండు మనసులు.. మూడు ముళ్లు.. ఏడు అడుగులతో ముడిపడిందే భార్యాభర్తల బంధం. జీవితాంతం ప్రేమ, ఆప్యాయతలతోపాటు కష్టసుఖాలు, కుటుంబ బాధ్యతలను మోసుకుంటూ ముందుకు సాగేదే సంసారం. ఈ పవిత్ర బంధం మనస్పర్థలు, అనుమానాలు, కుటుంబ కలహాలతో విచ్ఛిన్నమవుతోంది. చిన్నపాటి మనస్పర్థల కారణంగా పరాయి వ్యక్తులతో చనువు పెరిగి, సాన్నిహిత్యం ఏర్పడుతోంది. అదే వివాహేతర సంబంధాలకు దారీ తీస్తోంది. పచ్చని కాపురాల్లో చిచ్చు రేపుతున్నాయి. ఈ క్రమంలో కొందరు తమ జీవిత భాగస్వామిని అడ్డుతొలగించుకోడానికీ వెనుకాడడం లేదు. దీంతో కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి. ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న వరుస ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.



దీంతో కుటుంబంలో చిచ్చు రేగుతోంది. ఇతరులతో ఫోన్లో మాట్లాడితే చాలు భాగస్వాముల మధ్య మనస్పర్థలు వస్తున్నాయి. ఇరువురి మధ్య అనుమానాలు పెరిగి గొడవలకు దారితీస్తుంది. చివరికి అఘాయిత్యాలకు ఒడిగడుతున్నారు.

### కుటుంబాలు ఛిన్నాభిన్నం..

వివాహేతర సంబంధాలతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు పెరిగి అఘాయిత్యాలకు దారి తీస్తున్నాయి. భార్య లేదా భర్త జైలుకు వెళితే బెయిలు ఇప్పించేందుకు కూడా ఎవరూ ముందుకు రారు. దీంతో తల్లిదండ్రులు ఉన్నా పిల్లలు అనాథలుగా మారుతారు. వివాహేతర సంబంధంతో ఎలాంటి ఘటన జరిగినా వారి కుటుంబసభ్యులు ఆ ప్రాంతంలో తలెత్తుకొని తిరిగే పరిస్థితి ఉండదు. పని ఒత్తిడితో జీవిత భాగస్వామికి సరైన సమయం కేటాయించకపోవడంతో ఇద్దరి మధ్య గ్యాప్ ఏర్పడుతుంది. చిన్న, చిన్న సమస్యలపై ఒకరిపై ఒకరికి కోపతాపాలు వస్తాయి. అదే సమయంలో తమతో చ నువుగా మాట్లాడే వారి వైపు ఆకర్షితులవుతున్నారు. జీవిత భాగస్వాములు తాము చెప్పినట్లు వినడం లేదంటూ దారితప్పుతున్నారు. స్మార్ట్ ఫోన్లు రావడంతో సోషల్ మీడియా ప్రభావం కుటుంబాలపై పడింది. అందులోని పరిచయాలు నెమ్మదిగా వివాహేతర సంబంధాలకు దారితీస్తున్నాయి.

### కారణాలు ఇవే..

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని ఆర్మూర్ పట్టణంలోని పెద్దబజారులో నివాసం ఉంటున్న అంజలిని భర్త గంగారెడ్డి ఈ నెల 19న ఇద్దరు పిల్లల ఎదుటే దారుణంగా హత్య చేశాడు. దుబాయ్ లో ఉంటున్న గంగారెడ్డి ఫేస్బుక్లో పరిచయమైన మహిళతో కొన్ని సంవత్సరాలుగా వివాహేతర బంధం కొనసాగిస్తున్నాడని భార్యకు తెలిసింది. దీంతో గొడవ ముదిరి విడాకుల వరకు వెళ్లగా.. కోర్టులో కేసు నడుస్తుండగానే అంజలిని హతమార్చాడు. ఈ నెల 5న మాక్లూర్ మండలంలోని కల్లెడ తండాలో గుగులోత్ శంకర్ డాబా పైనుంచి పడి మృతి చెందాడని భార్య యమున నమ్మించింది. తండ్రి మృతిపై అనుమానంతో కుమారుడు గుగులోత్ రమేశ్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో అసలు విషయం బయటికొచ్చింది. భార్య యమునను పోలీసులు విచారించగా ప్రియుడు నందుతో కలిసి శంకర్ ను కర్రతో కొట్టి, గొంతు నులిమి హత్య చేసినట్లు తెలిపారు.

## జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ విడిగా అందజేయాలి

### -ఏరియా పీఎం శ్యాం సుందర్ -



మందమర్రి మే 31: వార్త మిర్రర్ ప్రతినిధి


సీఎంపీఎఫ్ ద్వారా పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ విధిగా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. సకాలంలో జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ అందజేయని రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ జనవరి నెల నుండి నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. సీఎంపీఎఫ్ వారు పెన్షన్ పంపిణీ బాధ్యత దన్ బాద్ ఎస్బీఐ వారికి అప్పగించడం జరిగిందని, 2023 సంవత్సరం నుండి దేశ వ్యాప్తంగా సీఎంపీఎఫ్ పెన్షన్ పంపిణీ ఎస్బీఐ చేపట్టిందన్నారు. ఇటీవల చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ అందజేకపోవడం, సరైన సమాచారం లేకుండా ఇవ్వడం మూలంగా చాలా మంది పెన్షన్ పొందలేక పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రతి రిటైర్డ్ ఉద్యోగి నవంబర్ నెలలో తమకు సంబందించిన జీవన్ ప్రమాణ్ సర్టిఫికేట్ ను మీ సేవా కేంద్రాల్లో ఆన్లైన్ చేసి, సంబంధిత ఎస్బీఐ బ్యాంకు వారికి లేదా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలని సూచించారు.



## లింక్ రోడ్ల నిర్మాణం జరగలేదని గ్రామ యువకుల పాదయాత్ర

సంస్థాన్ నారాయణపూర్ మే 31 :( వార్త మిర్రర్ ) నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో లింక్ రోడ్ల నిర్మాణం జరగడంలేదని గ్రామ యువకులు ఆ రోడ్ల వెంట పాదయాత్ర నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద దీక్షతో నిరసన వ్యక్తం చేశారు, కొన్ని దశాబ్దాలుగా మా ఊరి అభివృద్ధిని పట్టించుకునే ప్రజా ప్రతినిధి కరువయ్యారని, ఇక్కడ ఎన్నికల ప్రచారానికి వచ్చే ఎమ్మెల్యేలు వచ్చిన ప్రతిసారి హామీలు ఇస్తారు కానీ రోడ్ల నిర్మాణం మాత్రం చేపట్టడం లేదు, దయచేసి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారు ఇప్పుడైనా మా గ్రామానికి ఉన్న ప్రధాన సమస్య అయిన గుజ్జ నుండి చల్మెడ,గుజ్జ నుండి ఏపూరు,గుజ్జ నుండి లింగ వారి గూడెం,గుజ్జ నుండి కోతులారం,ఈ రోడ్లన్నీ సాంక్షన్ చేయించాలని గ్రామంలోని యువకులు ఈ విధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను, చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, పగిళ్ల శ్రీకాంత్, ఏనుగుల బాబు, చిన్నం రాజీవ్, పడసనబోయిన శంకర్, బంగారు వేణు,శ్రీపతి సమరసింహారెడ్డి, పోలోజు ప్రకాష్, వెలిజాల శ్రీకాంత్, పరసనబోయిన లింగస్వామి,దోటి సీతారాం,గోపరాజు మని, వెలిజాల మహేష్, పోలోజు శివ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సోమవారం ప్రజా వాణి రద్దు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 31 : జగిత్యాల కలెక్టరేట్ లో సోమవారం నాడు (02.06.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఆవిర్భావ అవతరణ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశంలో ఉన్నందునప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.



## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 31 వార్త మిర్రర్ :

దేవరకొండ ఆర్టీసీ ఉద్యోగి ఆర్. యస్. రావు శ్రీమతి నిర్మల ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,ఆర్. యాస్.రావు శ్రీమతి నిర్మలకి శాలువాతో సత్కరించి, హార్థిక శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగి విధుల్లో చేరిన నాటి నుండి సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని,పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టీజీఎస్ఆర్టిసిలో గత 35 ఏళ్లుగా పని చేసి, ఇలాంటి మచ్చ లేకుండా ఎంతో పని ఒత్తిడీతో విధులు నిర్వర్తించిన ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అని అన్నారు. తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్దతో పనిచేశారని,తోటి సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించారన్నారు.ప్రజలను సురక్షితంగా గమ్యాలకుచేర్చేందుకు ఆర్టీసీ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పనిచేస్తారని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పీఏ సిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక
ఆదివారం, జూన్ 1, 2025

# జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభకు తరలిన దేవరకొండ జర్నలిస్టులు

దేవరకొండ మే 31 వార్త మిర్రర్::తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం (టీయూడబ్ల్యూజే 143) రజితోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఘనంగా జరిగాయి. ఫోరం 25 వసంతాలు పూర్తిచేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ భారీ సభను నిర్వహించారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు, దేవరకొండ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఈ ఉత్సవంలో పాలుపంచుకునేందుకు తరలివెళ్లారు.దేవరకొండ నియోజకవర్గ టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరూ ఏకతాటిపై ఈ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమ్మినేని ఆంజనేయులు మాట్లాడుతూ, "జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికై నిరంతరం పాటుపడుతున్న ఏకైక బలమైన వేదిక టీయూడబ్ల్యూజే 143. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో ఈ ఫోరం కీలక పాత్ర పోషిస్తుందన్న నమ్మకం మాకుంది," అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి టీయూడబ్ల్యూజే 143 అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ రజతోత్సవ సభ, జర్నలిస్టుల ఐక్యతను, వారి వృత్తి పట్ల నిబద్ధతను మరోసారి చాటిచెప్పిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఈ కార్యక్రమంలో వాంకునావత్



సుభాష్ నాయక్ జిలాని .సముద్రాల వేణు,, భాను, సాయి,మణికంత, రమేష్,నారాయణ, విష్ణు, రాజేష్. వెంకటరమణ, అంజి. హుస్సేన్ .రాంబాబు, మహేష్, యాదగిరి, శ్రీను, వినయ్,మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు



## వేసవి దుక్కులతో నాణ్యమైన పంట దిగుబడి సాధ్యం

### -వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి-

మందమర్రి మే 31: వార్త మిర్రర్ ప్రతినిధి

రైతులు తమ పంట పొలాల్లో వేసవి దుక్కులు చేయడం ద్వారా భూమి గుల్ల బారి నాణ్యమైన పంట దిగుబడి సాధ్యమవుతుందని రైతులు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. మండలంలోని కొన్నారం గ్రామంలో రైతులకు వేసే విధులు పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేసవి దుక్కులు చేసుకోవడం వలన భూమి గుల్లబారి పంట వేర్లు ఎక్కువగా విస్తరించి బలమైన పంట ఏర్పడుటకు తద్వారా నాణ్యమైన పంట పొందుటకు, భూమి తొలకరి వర్షాలు వచ్చిన తర్వాత ఎక్కువగా నీటిని పట్టి ఉంచుకొని ఎక్కువ రోజులు తేమను పంటకు అందిస్తుందనీ అన్నారు. అదేవిధంగా వేసవి దుక్కులు లోతుగా చేసుకోవడం ద్వారా భూమి లోపలి పొరల్లో ఉన్న వివిధ శత్రు పురుగుల ప్యూప దశలు నశించి కీటక సంహరణ జరుగుతుందన్నారు. వివిధ శిలీంద్ర బీజాల నివారణ జరిగి తదుపరి పంటకు భూమి ద్వారా ఆశించు చీడపీడల నివారణ సమర్ధవంతంగా జరుగుతుందన్నారు.అంతే కాకుండా వివిధ రకాలైన కలుపు మొక్కల విత్తనాలు ఎండవేడికి నశించి కలుపు నివారణ కూడా జరుగు తుందని వేసవి దుక్కుల ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సయిండ్ల కనకరాజు, పంచాయతీ కార్యదర్శి హరీష్,కాంగ్రెస్ నాయకులు పెంచాల రాజలింగు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## హయత్ నగర్ లో మహాదేవ్ మొబైల్ షాప్ ప్రారంభం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐటిపాముల విజయకుమార్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ లో మహదేవ్ మొబైల్ హోల్ సేల్ షాప్ ప్రారంభోత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయకుమార్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అఖిల్ చారి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత మార్కెటింగ్ రంగంలో రోజురోజుకు కొత్తవరవడి సంతరించుకుంటూ వినియోగదారులను ఆకర్షిస్తున్న మొబైల్ ఫోన్ వ్యాపార రంగంలో హయత్ నగర్ లో హయత్ నగర్ మొబైల్ ఫోన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు నాణ్యమైన మొబైల్స్ ని వాటి పరికరాలని, తక్కువ ధరలకు అందించడంలో మహదేవ్ మొబైల్స్ హోల్సేల్ షాప్ ని ప్రారంభించడం సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మొబైల్ షాప్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ , శ్రీను, శ్రీనివాస్, గంగాధర్, సురేందర్ తదితరులు నూతన మహదేవ్ మొబైల్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు



## తిరంగ ర్యాలీలో ఐక్యత చాటిన జాతీయ వాదులు...

## పాల్గొన్న ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 31:

ఉగ్రవాదులుపై మోడీ ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను ఊచ కోత కోసిన భారత్ సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు ప్రశంసలు తెలుపుతున్న సందర్భంగా శుక్రవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, వీరకర్ణ రెడ్డి, బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి తిరంగా ర్యాలీ లో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, వివిధ క్షేత్రాల నాయకులు, జాతీయవాదులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఉచిత దంత వైద్య శిబిరాన్ని

## ప్రారంభించిన మాజీ మేయర్ చిగురింత పారిజాత

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 31:

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జై దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, డా.ప్రియాంక రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఓయూ డివిజన్ ఏసీపీ

## జగన్, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ను కలిసిన ర్యాల రాజేందర్ యాదవ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 31... ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసీపీ గ్యార జగన్, ఓయూ నూతన ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ను ప్రముఖ సామాజిక వేత్త, సీనియర్ నాయకులు ర్యాల రాజేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీబీ జగన్ ను ఆయన శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్

## టెంపుల్ పాలకవర్గ సభ్యులుగా కుకునూరి గోపాల్ రెడ్డి



ఎల్బీనగర్, 31 మే: ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కర్మాన్ ఘాట్ పురాతన హనుమాన్ దేవాలయ పాలకవర్గ సభ్యులుగా కుకునూరి గోపాల్ రెడ్డి నియమితులయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో పాలకవర్గ సభ్యులుగా ఆలయ కమిటీ ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సభ్యులుగా నియామకమైన గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధు యాస్కి గౌడ్, దేవాదాయ శాఖ అధికారుల సహాయ సహకారంతో హనుమాన్ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. హనుమాన్ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో అన్ని వసతుల కల్పన కోసం పాలకవర్గ సభ్యులతో కలిసి పని చేస్తానని గోపాల్ రెడ్డి వెల్లడించారు.

## చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే చితకబాదిన సిబ్బంది

## లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు






సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 31.. లాలాపేట్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లిన ఓ బిజెపి నాయకుడిని అందులో పనిచేసే మంచినీటి డబ్బాలను సరఫరా చేసే లిటిల్ విజయ్ కుమారుడు నరసింహ దాడి చేసిన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాలాపేట్ లో చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం మానికేశ్వరి నగర్ బస్తీకి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు చరణ్ రాజ్ శనివారం మధ్యాహ్నం చికిత్స కోసం లాలాపేట్ హెల్త్ సెంటర్కు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వెళ్ళాడు. దీంతో అక్కడ విధులు నిర్వహించే ఔట్సోర్సింగ్ ఉద్యోగి నరసింహ చరణ్ తో మాట్లాడుతూ ఆసుపత్రి సమయము అయిపోయింది వెళ్ళమని చెప్పాడు. దీంతో చరణ్ తనకు అనారోగ్యంగా ఉందని డాక్టర్ను తాను కలుస్తానని విజ్ఞప్తి చేశాడు. అక్కడే ఉన్న నరసింహ ఆయన మాటలను పట్టించుకోకుండా బయటకు వెళ్ళమని మందలించాడు. అనారోగ్యంతో బాధపడుతున్న చరణ్ బాధతో ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దగ్గరికి వెళ్ళాడు. దీంతో డాక్టర్ అతనికి చికిత్స చేశారు. తిరిగి చరణ్ బయటికి వెళుతుండగా ఓపి చిట్టీలు రాసే నరసింహ మరోసారి చరణ్ తో వాగ్వాదానికి దిగాడు. డాక్టర్ వైద్యం చేయగా నీకు ఏమి ఇబ్బంది కలుగుతుందని అతనితో వాదించాడు. దీనితో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ వెంబడే నరసింహ అతని తండ్రి లిటిల్ విజయ్ కి ఫోన్ చేసి పిలిపించుకున్నాడు. ఇద్దరు కలిసి చరన్ ను మొహంపై పిడుగులు బుద్ధి తీవ్రంగా గాయపరిచారు. అప్పటికే ఆసుపత్రికి చేరుకున్న బీజేపీ నాయకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు గాయాలకు గురైన చరణ్ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు లాలాగూడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి బి.కె హరిప్రసాద్ ను కలిసిన

## కాంగ్రెస్ నాయకులు డా.వట్టికూటి రామారావు గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 31... గచ్చిబౌలిలోని క్రైమా రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిడబ్ల్యూసి మెంబర్, ఎఐసిసి జనరల్ సెక్రటరీ బి.కే హరిప్రసాద్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మంత్రి సునీల్ కుమార్, తల్వార్ సుమన్, టిపిసిసి నాయకులు మాదు సత్యం గౌడ్, డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, కర్ణాటక యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ సాలియన్, అన్విత్ కటిల్, పూజారిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తూర్పునూరి రవిగౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 30 : చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తూర్పు నూరి రవి గౌడ్ అడ్వాన్స్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ నిత్యం ప్రజల కు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకే అంకితమైన వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు..



## చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి ని కలిసిన బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 31.... చిలుకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డి ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కందర్ నాగేశ్వర్ రెడ్డి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కార్యదర్శి మణికంఠ వీరన్న అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సేతి మహేష్ బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ తార్నాక అధ్యక్షులు ఉపేందర్ యాదవ్ మెట్టుగూడ అధ్యక్షులు ఆదర్శ కుమార్ ముదిరాజ్ సీనియర్ నాయకులు బిక్షపతి యాదవ్ సుబ్బారావు సీతాఫల్మన్ డివిజన్ ఉపాధ్యక్షులు నరహరి కార్యదర్శి మహేష్ యాదవ్ యువ నాయకుడు నరసింహ ముదిరాజ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ వినయ్ గుప్తా నాగరాజు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి కనుసైగల్లో అనుమతులు లేని పాఠశాలలో ఎన్నో...

### ::: ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 31 : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీచైతన్య,అంబిటాస్,నారాయణ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు నెల రోజుల క్రితం జిల్లా విద్యాధికారి గారికి అనుమతులు లేని పాఠశాలలపై ఫిర్యాదు చేయగా వారు స్పందించి ఈ పాఠశాలలకు ఎలాంటి అనుమతులు లేవు ఈ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు కానీ ఈ చౌటుప్పల్ మండలం తో పాటు జిల్లాలో అనుమతులు లేకుండా వచ్చిన అన్ని పాఠశాలలో జిల్లా విద్యాధికారి కనుసైగల్లో నడుస్తున్న పరుస్తుందన్నారు బాధ్యతగా ప్రభుత్వ విద్య అందరికీ అందే విధంగా వివరించాల్సిన బాధ్యులే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మారడం సరైనది కాదన్నారు వెంటనే జిల్లా విద్యాధికారిపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలన్నారు ఈ పోటీ ప్రపంచంలో కాలనీలో ఒక బాబు ప్రవేట్ పాఠశాలలో చేరితే మా బాబును ప్రవేట్ పాఠశాలలో చేర్చాలని రంగుల లోకంలో తల్లిదండ్రులు మునిగి వారి రక్తం ధారపోసైన సరే వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని చెప్పి ప్రైవేటు పాఠశాలలకు కష్టాలు ఎదురైనా పంపుతున్న పరుస్తున్నది మార్కెట్లో కొత్త పేరుతో కొత్త కొత్త పాఠశాలలు తీసుకొచ్చి ఇష్టానుసారమైన ఫీజులు నిర్ణయిస్తా ఉన్నారు ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు అన్ని పాఠశాలలకు ఒకే ఫీజు ఉండే విధంగా పాఠశాల ఎదుట ఫీజు బోర్డు పట్టిక ఏర్పాటు చేయాలి అన్నారు అదేవిధంగా అకాడమిక్ ప్రారంభంలో అన్ని పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారం అరికట్టాలన్నారు ఈ అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ గా చౌటుప్పల్ మండల కమిటీగా జిల్లా వ్యాప్తంగా అందరు విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు




## ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం...

## కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహంతి వైష్ణవి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 30,లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహంతి వైష్ణవి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకులో నికోటిన్ అనే పదార్థం వల్ల గుండె సంబంధిత శ్వాస సంబంధిత క్యాన్సర్ సంబంధించిన వ్యాధులు సంభవించే ప్రమాదం ఉంది కాబట్టి ఇటువంటి ఆరోగ్య సమస్యల వల్ల మనుషులు అకాల మరణం చెందడం జరుగుతుందని అన్నారు. కుటుంబాలను చిన్నాభిన్నం చేసే ఇటువంటి హానికరమైనటువంటి అలవాట్లు ఉంటే వెంటనే మానేయాలని అదేవిధంగా అలవాటు ఉన్నవారికి అర్థమయ్యే విధంగా చెప్పాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం వల్ల చేసిన వారి కంటే చుట్టుపక్కల ఉన్నవారికి ఆరోగ్యపరంగా ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు.బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బారోసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జల్లా రమేష్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూమ్ పాషా, మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తాడూరి పరమేష్, గంగాదేవి రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఎస్సై నర్సిరెడ్డి,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు